


# కరపత్రం

SINCE 2014


శుక్రవారం మార్చి 21 2025 | సంపుటి :0 | సంచిక : 158 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4



# నెల రోజుల్లో గ్రూప్-2, 3 నియామకాలు పూర్తి చేస్తాం

**సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.**

- సీఎం పదవికన్నా తొలిసారి ప్రజా ప్రతినిధిగా గెలిచిన అనుభవమే ముఖ్యమని రేవంత్‌రెడ్డి వ్యాఖ్య.
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో నియామకాలను ప్రకటించిన సీఎం.
- గత ప్రభుత్వం ఉద్యోగ కల్పనలో విఫలమైందని విమర్శ.
- నిరుద్యోగుల భవిష్యత్తును పరిరక్షించేందుకు వేగంగా నియామకాలు చేపడతామని హామీ.



హైదరాబాద్: సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.

"కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం.

నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి"అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.




## నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

ఉదయం 9.30 నుంచి ప్రారంభం
5 నిముషాల గ్రేస్ పీరియడ్ ప్రకటన
పక్కాగా ఏర్పట్లు చేసిన విద్యాశాఖ

## బెట్టింగ్ యాప్స్ వ్యవహారం.. రానా, విజయ్ దేవరకొండ సహా పలువురు సినీ ప్రముఖులపై కేసు




2లో

## తెలంగాణలో వడగళ్ల వానలు.. ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణ కేంద్రం..!

తెలంగాణ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఇప్పటికే పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటాయి. మార్చిలోనే ఎండలు దంచికొడుతుండడంతో జనం బెంబేలెత్తుతున్నారు. ఈ క్రమంలోనే వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. రాగల నాలుగురోజుల్లో తెలంగాణవ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఎల్లో,



2లో

# రేవంత్ రెడ్డి పాపమే రైతన్నకు శాపంలా మారింది : కేటీఆర్



సూర్యాపేట : ఇవాళ తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండుతున్నాయి అంటే కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి పాపమే రైతన్నకు శాపంలా మారిందని పేర్కొన్నారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.


రైతులకు రావాల్సిన 37 వేల కోట్ల రూపాయలు ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఖర్గే ఖాతాల్లో టింగు టింగు మనీ పడుతున్నాయి. కేసీఆర్ కాంగ్రెస్ సన్నాసులను నమ్మితే రైతుబంధుకి రామ్ రామ్ అయితదని ముందే చెప్పిండు. అదే ఇవాళ జరిగింది. నీళ్ల మంత్రి నల్లగొండలోనే ఉన్నా చుక్కనీరు తేలేకపోతున్నారు. ఎస్ఎల్బీసీ ప్రమాదం జరిగితే ఒక మంత్రి పోయి చాపల కూర చేపించుకొని తిన్నాడు అని కేటీఆర్ విమర్శించారు.

అధికారం మాత్రమే పోయింది ప్రజల్లో అభిమానం మాత్రం అలాగే ఉంది. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుంది గాడిదని చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుంది. అట్లనే కాంగ్రెస్ కంచర గాడిదలను చూసిన తర్వాతనే ప్రజలకు కేసీఆర్ గొప్పతనం తెలిసి వచ్చింది. కేసీఆర్ ఉన్నప్పుడు వచ్చిన నీళ్లు కాంగ్రెస్ ఉన్నప్పుడు ఎందుకు రావడం లేదని అడిగితే ఏ ఒక్క కాంగ్రెస్ నేత సమాధానం చెప్పడం లేదు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి నీళ్ళు రాకపోతే మరిప్పుడు కాంగ్రెస్ కట్టిన ఎస్సారెస్పీ నుంచి నీళ్లు ఎందుకు రావడం లేదు. కేసీఆర్ మీద ఉన్న గుడ్డి ద్వేషంతో మేడిగడ్డ చిన్న పర్రెను రిపేరు చేయించకుండా గోదావరి నీళ్లను ఆంధ్రకు వదిలేస్తున్నారు. కృష్ణానదిలో 36 శాతం నీళ్లను కేసీఆర్ ప్రభుత్వం వాడుకుంది. కానీ ఈ కాంగ్రెస్ సన్నాసుల ప్రభుత్వం 24 శాతం నీళ్లను కూడా వాడుకోలేదు. నీళ్లు వాడుకునే తెలివి లేదు. నీటిని పొదుపు చేసుకునే తెలివి లేదు. చెరువులనునింపే తెలివి లేదు. 2లో

- తెలంగాణలో పంటలు ఎండిపోవడానికి కాలం తెచ్చిన కరువు కారణం కాదు, కాంగ్రెస్ తెచ్చిన కరువే అసలు కారణమని ఆరోపణ.
- రైతులకు రావాల్సిన 37,000 కోట్లు ఢిల్లీలోని కాంగ్రెస్ నాయకుల ఖాతాల్లోకి మళ్ళుతున్నాయని విమర్శ.
- కేసీఆర్ హయాంలో నీటికి ఎలాంటి సమస్యలూ రాలేదని, కాంగ్రెస్ పాలనలో మాత్రం సాగునీరు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కేటీఆర్ ఆరోపణ.
- రేవంత్ రెడ్డి అవినీతిపై కేంద్రానికి ఆధారాలు ఇచ్చినా, మోదీ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణ.

## భారత్ నా హృదయానికి నచ్చింది: మిస్ వరల్డ్ క్రిస్టినా

భారత్‌లో తనకు చాలా గొప్పగా స్వాగతం పలికారని, తన హృదయంలో ఈ దేశానికి చాలా ప్రాధాన్యత ఉందని మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా అన్నారు.



2లో

## మాజీ మంత్రి హరీశ్‌రావుకు హైకోర్టులో ఊరట



2లో

హైదరాబాద్: మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు కు హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో పంజాగుట్ట పోలీసులు ఆయనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది.

స్థిరాస్తి వ్యాపారి చక్రధరగౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు హరీశ్‌రావుతో పాటు రాధాకిషన్‌రావుపై కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌లో వారిద్దరినీ నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇరువైపుల వాదనలు ఇప్పటికే ముగియగా.. నేడు ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

# సంపాదకీయం

## ఇందిరమ్మరాజ్యంలో ఇదేమి న్యాయం?

హైద్రాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి సంబంధించిన లేదా ఆ విశ్వవిద్యాలయ పరిధిలో గత ఐదు దశాబ్దాలుగా ఉన్న నాలుగువందల ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం మా లాంటి వాళ్ళని కలవరపెడుతున్నది. రెండున్నర దశాబ్దాలు అధ్యాపకుడిగా బోధన చేయడం వల్ల కూడా ఆ విశ్వవిద్యాలయం పట్ల ఒక ఆత్మీయత, అభిమానం ఏర్పడ్డాయి. ఆ కాలంలో పనిచేసిన చాలామంది నాలాగే ఆశ్చర్యపోతున్నారు. ఇది విశ్వవిద్యాలయ స్వంత సమస్య కాదు, విశాల సమాజానికి, విద్యారంగానికి, విశ్వవిద్యాలయాల భవిష్యత్తుకి, తెలంగాణ సమాజ అస్తిత్వానికి సంబంధించిన సమస్య. హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి ఒక ప్రత్యేక చరిత్ర ఉంది. ఇటు తెలంగాణ, అటు ఆంధ్రా ప్రాంతంలో తీవ్రంగా జరిగిన ఉద్యమాల పురిటి నొప్పుల నుండి ఇది పుట్టింది. 1960 చివరలో తెలంగాణ ఉద్యమం, అలాగే 70లలో జరిగిన జై ఆంధ్ర ఉద్యమాలకు పరిష్కారంగా అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ప్రభుత్వం ఒక ఒడంబడిక చేసుకున్నది (సిక్స్ పాయింట్ ఫార్ములా). ఈ ఒడంబడిక అమలులో చట్టపరమైన సమస్యలు తలెత్తకుండా దీనికి 32వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టబద్ధత కల్పించారు. ఈ ఆరు అంశాలలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం రెండవ పాయింట్‌లో చేరింది. బహుశా భారత రాజ్యాంగంలో ప్రస్తావింపబడని ఒకే ఒక్క విశ్వవిద్యాలయం హైదరాబాద్ విశ్వవిద్యాలయం. ఈ విశ్వవిద్యాలయంలో ఏ మార్పులు చేయాలన్నా బహుశా 32వ రాజ్యాంగ సవరణను సవరించవలసి ఉంటుంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయానికి 1973లో రూపకల్పన జరిగింది. ప్రొ. గురు బక్స్‌సింగ్‌ను మొదటి వీసీగా నియమించారు. విశ్వవిద్యాలయానికి సరోజినీ నాయుడు నివసించిన గోల్డెన్ త్రెషోల్డ్‌ని ఆ కుటుంబం చాలా ఉదారతతో ఇచ్చింది. ఇక్కడ గాంధీ నాటిన ఒక మొక్క కూడా విలువైన జ్ఞాపకంగా ఉంది. విశ్వవిద్యాలయ నిర్మాణానికి కావలసిన భూమిని ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది. మొదట మొహదీపట్నం దగ్గర ఉన్న దాదాపు 800ల ఎకరాల కంటోన్‌మెంట్ భూమి ఇవ్వచూపారు. మొదటి వీసీ ఒక విశిష్టమైన విశ్వవిద్యాలయ నిర్మాణం కావాలంటే కనీసం రెండువేల ఎకరాలు కావాలని ప్రతిపాదించినప్పుడు రెండువేల రెండువందల ఎకరాలను కేటాయించారు. వీసీ ఒక కోటి రూపాయలతో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టారు.

ఈ సందర్భంలో విశ్వవిద్యాలయ కాంపౌండ్ వాల్‌కి ఇంత ప్రాధాన్యం ఏమిటని అప్పటి రిజిస్ట్రార్ జార్జిని అడిగితే, 'పంజాబీలకు భూమి విలువ తెలుసు. ఇది అన్యాక్రాంతం కాకుండా కాపాడవలసి ఉంటుందని ఆయన భావిస్తున్నారు' అన్నాడు. ఇప్పుడు ఆలోచిస్తే గురు బక్స్‌సింగ్ ఎంత దూరదృష్టిగలవారో అర్థమవుతుంది. ఇందిరాగాంధీ ప్రత్యేక శ్రద్ధ వల్ల, అప్పటి రాష్ట్ర ప్రభుత్వం భూమిని ఇవ్వడం వల్ల, ఈ భూమిని రిజిస్టర్ చేయించాలని కాని, లీజ్ డీడ్ చేసుకోవాలని కానీ ఎవ్వరికీ అనిపించలేదు. ఒక్కసారి ప్రభుత్వం విశ్వవిద్యాలయానికి స్థలం ఇచ్చాక మళ్లీ దాంట్లో చేయి పెడుతుందని ఎవ్వరూ ఊహించలేదు. హైదరాబాద్ నగరం చాలా వేగంగా విస్తరించడం, ప్రైవేటు ముఠాలు పుట్టుకరావడం ఒక విషాదం. బహుశా భారతదేశంలో ఏ పట్టణానికి కూడా ఇంత ప్రభుత్వ లేదా ప్రజల భూమి లేదు. నిజాం రాజ్యంలో హైదరాబాద్ చుట్టూ భూమి సర్ఫెఖాస్ అంటే రాజ్యానికి చెందిన భూమి. దేశ విభజన తర్వాత చాలామంది నవాబులు పాకిస్థాన్‌కు వెళ్ళడంతో వాళ్ళు వదిలేసిన భూమి, పెద్ద పెద్ద ప్యాలెస్‌లు ప్రభుత్వపరమయ్యాయి. భాషా రాష్ట్రాలు ఏర్పడ్డ తర్వాత ఏ ప్రభుత్వరంగ సంస్థకైనా భూమి ఏ రాష్ట్రం వారు ఇస్తారూ అంటే ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో ఉండేది. అందుకే హైదరాబాద్‌లో ఎన్నో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు వెలిసాయి. మొదట్లో ప్రభుత్వ భూమి హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలకమైన పాత్ర నిర్వహించింది. పందొమ్మిది వందల ఎనభై, తొంభైలలో ఆర్థిక సంస్కరణల ముద్దు పేరుతో అభివృద్ధి దిశ పూర్తిగా మారింది. ప్రైవేటీకరణ, సరళీకరణ, ప్రపంచీకరణ ప్రభంజనం వీచడంతో, అంతకాలంగా ప్రభుత్వ భూమి అంటే ప్రజల భూమి అనే ప్రజాస్వామ్య భావన క్రమక్రమంగా క్షీణించి పాలకుల ఆలోచనని, అవగాహనను ఆక్రమించుకున్నది. ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులు నయానా, భయానా ఆక్రమించుకొనడం హైదరాబాద్ నగర స్వరూప స్వభావాలను, రూపురేఖలను మార్చివేసింది. భూదాహం విపరీతంగా పెరిగింది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కాలంలో ఎన్నో నినాదాలు వచ్చినా 'ప్రభుత్వ భూమి అంటే ప్రజల భూమి' ఒక నినాదంగా మారలేదు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కాలంలో కేసీఆర్‌తో సహా టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు తమ పదవులకు రాజీనామా చేయడంతో హైదరాబాద్ విశ్వవిద్యాలయ విద్యార్థులు వారికి అభినందన సభ నిర్వహించారు. ఆ సభలో కేసీఆర్, జయశంకర్, నేను ముగ్గురమే ప్రసంగించాం. ఈ ప్రసంగంలో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో జోక్యం చేసుకోవద్దని, దీనిని హైదరాబాద్ ఉమ్మడి సంస్కృతిలో భాగంగా భావించాలని కోరినపుడు కేసీఆర్ స్పందిస్తూ, విశ్వవిద్యాలయ ప్రతిపత్తిని కాపాడుతామని హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు ఆయన ప్రభుత్వం ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు.

## భారత్ నా హృదయానికి నచ్చింది: మిస్ వరల్డ్ క్రిస్టినా

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: భారత్‌లో తనకు చాలా గొప్పగా స్వాగతం పలికారని, తన హృదయంలో ఈ దేశానికి చాలా ప్రాధాన్యత ఉందని మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా అన్నారు. మిస్ వరల్డ్ పోటీల నిర్వహణ ఏర్పాట్లపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. భారత సంస్కృతి, కళలు చాలా గొప్పగా ఉన్నాయని చెప్పారు. ఇక్కడ స్ఫూర్తి లభిస్తోందని, విలువలు బోధిస్తారని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వం ఎంతో గొప్ప భావన అని పేర్కొన్నారు. "ఎన్నో భాషలు ఉన్నా అంతా ఒక్కటిగా ఉండటం భారత్ స్ఫూర్తి. మిస్ వరల్డ్ కూడా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక" అని క్రిస్టినా పిస్కోవా అన్నారు. 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ వేదిక కానుంది. మే నెలలో హైదరాబాద్‌లో పోటీలు ప్రారంభం కానున్నాయి.

తెలంగాణకు 2,500 ఏళ్ల చరిత్ర: స్మితా సభర్వాల్

తెలంగాణ త్రిలింగ దేశంగా ప్రాముఖ్యత కలిగిందని, ఈ ప్రాంతానికి 2,500 ఏళ్ల చరిత్ర ఉందని పర్యటక శాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ అన్నారు. రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్లలో ఎంతో వృద్ధి సాధించామని చెప్పారు. రామప్ప, వేయి స్తంభాల ఆలయం, చార్మినార్, గోల్కొండ కోట లాంటి ఎన్నో గొప్ప కట్టడాలు ఇక్కడ ఉన్నాయని వివరించారు. మేలో మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మెడికల్ టూరిజంలో తెలంగాణకు ఎంతో ప్రాముఖ్యత ఉందని.. సినిమా, ఆహార రంగాల్లో పెట్టింది పేరన్నారు.

## 2026 నాటికి మావోయిస్టు రహితంగా భారత్: ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్లపై అమిత్ షా



2026 మార్చి 31 నాటికి మావోయిస్టు రహిత దేశంగా భారత్ మారుతుందని కేంద్రమంత్రి అమిత్ షా పేర్కొన్నారు.

%దిల్లీ: ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన కాల్పుల్లో 22 మావోయిస్టులు మృతి చెందిన ఘటనపై కేంద్రమంత్రి అమిత్ షాస్పందించారు. భారత్‌ను నక్సల్ రహిత దేశంగా మార్చేందుకు చేపట్టిన ఆపరేషన్‌లో ఇది మరో పెద్ద విజయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నక్సలైట్ల పట్ల కఠిన వైఖరి అవలంబిస్తోందని పేర్కొన్నారు.

"అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తున్నా కొందరు నక్సలైట్లు లొంగిపోవడం లేదు. అలాంటి వారి పట్ల మోదీ సర్కార్ కఠిన వైఖరి అవలంబిస్తోంది. ఈనాడు మన సైనికులు 'నక్సల్ ముక్త్ భారత్ అభియాన్' దిశలో మరో పెద్ద విజయాన్ని సాధించారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకెర్‌లలో మన భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఆపరేషన్లలో 22 మంది నక్సలైట్లు హతమయ్యారు. 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా మారుతుంది" అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా అమిత్ షా పేర్కొన్నారు.

కాగా.. ఒకే రోజు బీజాపూర్, కాంకెర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ కాల్పుల్లో 22 మంది నక్సలైట్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను అమరుడయ్యారు. ఈ విషయాన్ని అధికారులు వెల్లడించారు. బీజాపూర్ - దంతెవాడ జిల్లాల సరిహద్దులో ఉన్న గంగలూరు పరిధి అండ్రి అడవుల్లో నక్సల్స్ నక్కినట్లు నిఘా సమాచారం వచ్చింది. దీంతో జిల్లాల నుంచి సంయుక్త బలగాలు గురువారం ఉదయం నుంచి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఈ నేపథ్యంలోనే స్పందించిన అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

## అలాంటి టీ షర్టులు ధరించి సభకు రావొద్దు: స్పీకర్ ఓం బిర్లా




ప్రతిపక్ష పార్టీ ఎంపీలు నినాదాలు రాసి ఉన్న టీ షర్టులు ధరించి లోక్‌సభకు రావడంపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తం చేశారు. ఇది పార్లమెంటరీ నియమాలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. అనంతరం సభను మధ్యాహ్నానికి వాయిదా వేశారు.

'నిబంధనలు, విధానాలతో సభలు నిర్వహిస్తారు. సభ్యులు హుందాగా వ్యవహరించి సభ గౌరవాన్ని కాపాడుకోవాలి. కానీ, ప్రతిపక్ష పార్టీలోని కొంతమంది ఎంపీలు నిబంధనలు పాటించడం లేదు. ఇది సరైనది కాదు. ఎంత పెద్ద నాయకుడైనా సభ గౌరవాన్ని తగ్గించే ఇలాంటి దుస్తులు ధరించడం ఆమోదయోగ్యం కాదు' అని ఓం బిర్లా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభను మధ్యాహ్నానికి వాయిదా వేస్తూ.. సభ్యులు బయటకు వెళ్లి దుస్తులు మార్చుకుని రావాలని సూచించారు.

త్వరలో సరికొత్త టోల్ విధానం: గడ్కరీ

నియోజకవర్గాల పునర్విభజన పై కేంద్రంలోని భాజపా, తమిళనాడులోని డీఎంకే ల మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో గురువారం డీఎంకే సభ్యులు నినాదాలు రాసి ఉన్న టీషర్టులు ధరించి పార్లమెంటుకు వచ్చారు. 'పునర్విభజన న్యాయబద్ధంగా జరగాలి. తమిళనాడు పోరాడుతుంది. తమిళనాడు గెలుస్తుంది' అనే నినాదాలు టీ షర్టులపై రాసి ఉన్నాయి. దీనిపై పార్లమెంటు వెలుపల నిరసనలు తెలిపారు. లోక్‌సభలోనూ ఇదే అంశాన్ని లేవనెత్తేందుకు ప్రయత్నించారు.

## కేంద్ర ప్రభుత్వంపై మస్క్ 'ఎక్స్' దావా..!



ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని సోషల్ మీడియా 'ఎక్స్' భారత ప్రభుత్వంపై దావా వేసింది. ఈ మేరకు కర్ణాటక హైకోర్టు లో పిటిషన్ దాఖలు చేసింది. చట్టవిరుద్ధంగా కంటెంట్‌ను నియంత్రిస్తోందని, ఏకపక్షంగా సెన్సార్‌షిప్‌నకు పాల్పడుతోందని కేంద్రంపై ఆరోపణలు చేసింది.. ఐటీ చట్టం, సహ్యోగ్ పోర్టల్ నిబంధనలు తమకున్న చట్టబద్ధమైన రక్షణలను ఉల్లంఘించేలా ఉన్నాయని, ఇది తమపై అనధికారికంగా సెన్సార్ చేయడం కిందికే వస్తుందని ఎక్స్ సంస్థ తన పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం ఐటీ చట్టంలోని సెక్షన్ 79(3)(ని దుర్వినియోగం చేస్తోందని ఆరోపించింది. ఐటీ చట్టం ప్రకారం.. బ్లాక్ చేసిన కంటెంట్‌ను తొలగించకపోతే, ఎక్స్ తన చట్టబద్ధమైన రక్షణ కోల్పోయే అవకాశం ఉంటుంది. అయితే ఈ సెక్షన్ కింద కంటెంట్ బ్లాక్ చేసే అధికారాన్ని ప్రభుత్వానికి ఇవ్వలేదని ఎక్స్ వాదిస్తోంది. సెక్షన్ 69ని పక్కదారి పట్టించడానికి అధికారులు ఈ నిబంధనను దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొంది.

దేశంలో అల్లర్లు, ఘర్షణలకు కారణమయ్యే పోస్టులు, పూర్తి వివరాలు లేకుండా సృష్టించిన ఖాతాలపై నియంత్రణ విధించేందుకు సెక్షన్ 69-ఎ ప్రకారం కేంద్రానికి అధికారం ఉంటుంది. అదేసమయంలో సెక్షన్ 79(3)స్పష్టమైన నియమాలు, తనిఖీలు లేకుండా అధికారులు సమాచారాన్ని బ్లాక్ చేయడానికి అధికారులు అనుమతి ఇస్తున్నారని తన పిటిషన్‌లో ప్రస్తావించిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇది విస్తృతమైన సెన్సార్‌షిప్‌నకు దారితీస్తోందని విమర్శలు చేసింది. ఈ దావాపై కేంద్ర ప్రభుత్వవర్గాల నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వం చట్టాన్ని అనుసరించి ముందుకెళ్తుందని, సోషల్ మీడియా సంస్థలు నిబంధనలు పాటించాల్సిందేనని ఆ వర్గాలు పేర్కొన్నాయి.

## నేటి నుంచి తెలంగాణలో టెన్త్ పరీక్షలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,మార్చి20(ఆర్ఎన్ఎ): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శుక్రవారం మార్చి 21నుంచి ప్రారంభంకానున్నాయి. మార్చి 21న ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఇప్పటికే అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల మాదిరి పదో తరగతి పరీక్షలకు కూడా ఐదు నిమిషాలు గ్రేస్-టైం ఇస్తున్నట్లు- విద్యాశాఖ ప్రకటించింది. అంటే ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభంకానుండగా.. 9:35 వరకు ఆలస్యంగా వచ్చే విద్యార్థులను అనుమతిస్తామని, ఆ తర్వాత వచ్చే విద్యార్థులను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తెలిపారు. ఇప్పటికే హాల్‌టికెట్లు విడుదల చేశామని, విద్యార్థులు వెబ్‌సైట్ నుంచి నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,650 సెంటర్లను ఏర్పాటు- చేశారు. మొత్తం 5, 09,403 మంది విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాయబోతున్నట్టు- తెలిపారు. కాంపోజిట్ పేపర్లకు పరీక్షరాసేవారికి మాత్రం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:50 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామరి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా పదో తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్‌లెట్‌ను ఇస్తున్నారు. విద్యార్థులు ఆ బుక్‌లెట్‌లోని పేజీల్లోనే ఆన్సర్లు రాయాల్సి ఉంటుంది. అడిషనల్ కావాలంటే కూడా ఇస్తారు. పేపర్లు లీకేజీని అరికట్టేందుకు ప్రశ్నపత్రాలపై మొదటి సారిగా క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. అలాగే తొలిసారిగా ఒక్కో పేపర్‌పై ఒక యూనిక్ నంబర్‌ను సైతం ముద్రిస్తున్నారు. ఈ యూనిక్ నంబర్ ప్రశ్నపత్రంలోని అన్ని పేజీలపై ఉంటుంది. ఇక సైన్స్‌లో భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు పరీక్షలను వేర్వేరుగా రెండు రోజుల్లో నిర్వహిస్తారు. ఈ రెండు పరీక్షలను ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకే పరీక్ష జరుగుతుంది. గణితం పరీక్ష రోజున గ్రాఫ్ పేపర్ విడిగా ఇస్తారు. సీఎస్‌డీవో గదుల్లో సీసీ కెమెరాల నిఘాలోనే ప్రశ్నపత్రాల బండిట్స్ తెరుస్తారు. పరీక్షలకు సంబంధించి ఏమైనా సమస్యలు, సందేహాలుంటే 040-23230942 అనే ఫోన్ నంబరుకు ఫోన్ చేసి చెప్పాలని, అందుకు ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశామని అన్నారు.

## రేవంత్ రెడ్డి పాపమే రైతన్నకు శాపంలా మారింది : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

భూగర్భ జలాలను పెంచే తెలివి లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ వైఫల్యాలను బిజెపి ప్రశ్నించదు. బడే భాయ్ మోడీ చోటే బాయ్ రేవంత్ మధ్య ఆ అండర్‌స్టాండింగ్ ఉంది. తెలంగాణకు గొంతుగా బిఆర్ఎస్ ఉండొద్దని కాంగ్రెస్ బీజేపీల ఉమ్మడి లక్ష్యం. కేసీఆర్ తెలంగాణ పక్షం కాంగ్రెస్ బిజెపి ఢిల్లీ పక్షం. రేవంత్ రెడ్డి అవినీతిని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోవడం లేదు. ఒక్కొక్క గ్రామం నుంచి బండ్లు కట్టుకుని వరంగల్ సభకు సూర్యాపేట, ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ప్రజలు తరలి రావాలి. కాంగ్రెస్, బిజెపి గుండెల్లో రైళ్లు పరిగెత్తించాల్సిన సందర్భం ఏప్రిల్ 27.. రొక్కసారి గులాబీ సైన్యం కదం తొక్కాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## తెలంగాణలో వడగళ్ల వానలు.. ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణ కేంద్రం..!

మొదటిపేజీ తరువాయి

ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని.. రాబోయే మూడురోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుతాయని.. ఆ తర్వాత మళ్లీ పెరిగేందుకు అవకాశం ముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. గురువారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడుతాయంటూ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

శుక్రవారం ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, వడగళ్లతో కూడిన వర్షాలు పడుతాయని.. ఈ సమయంలో గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేయగా.. నిర్మల్, నిజామాబాద్, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదివారం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో అక్కడక్కడ వడగళ్ల వానలు పడుతాయని పేర్కొంది. మరికొన్ని ఉరుములు, మెరుపులతో పాటు పెనుగాలులు వీస్తాయని హెచ్చరించింది.

## బెట్టింగ్ యాప్స్ వ్యవహారం.. రానా, విజయ్ దేవరకొండ సహా పలువురు సినీ ప్రముఖులపై కేసు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ యాప్‌లను ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటీనటులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు సహా మొత్తం 25 మంది ఈ జాబితాలో ఉన్నారు.సినీ ప్రముఖుల జాబితాలో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లలో అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత ఉన్నారు. మియాపూర్ వాసి ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల సంబరాలు

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

**– ఇబ్రహింపట్నం లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల చిత్ర పటాలకు పాలభిషేకం**





తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో బి.సి రిజర్వేషన్లు 42% అమలుకు చట్టం చేసి మరియు ఎస్.సి వర్గీకరణ బిల్లు అమలుకు చట్టం చేసి ప్రజల చిరకాల కోరిక తీర్చినందుకు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో కోరుట్ల నియోజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యం లో గురువారం మండల కేంద్రం లోని ఇందిరమ్మ చౌక్ వద్ద బిసి బిల్లు అమెదం పట్ల బాణసంచా పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరిపుకుని, భావి భారత ప్రధాని పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సి మహేష్ కుమార్ ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిసి మంత్రి పొన్నం ప్రభాకర్, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చిత్రపటాలకు పాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు, సహకారసంఘం చైర్మన్ అంకతి రాజన్న, మార్కెట్ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్, మార్కెట్ డైరెక్టర్ గుమ్మల రమేష్, నాంపల్లి వెంకటాద్రి, బుర్రి ముత్యం, క్యాతం తిరుపతి రెడ్డి, అమృత తదితరులు పాల్గొన్నారు.

# ఐ.ఐ.యం ర్యాంకుల్లో సత్తాచాటిన సోదరులు

**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**

**– రికార్డు సృష్టించిన నిఖిల్ భరత్ పూర్వ విద్యార్థులు**





జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హై స్కూల్ లో నర్సరీ నుండి 10 వ తరగతి వరకు విద్యను అభ్యసించిన ఇద్దరు అన్నదమ్ములు చింతకుంట సాయి త్రిలోచన్ మరియు చింతకుంట సాయి త్రివిక్రం దేశం లోనే ప్రఖ్యాతి గాంచిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ మేనేజ్మెంట్ (ఐ.ఐ.యం) తిరుచ్చి మరియు జమ్మూ లో బి.టెక్ చేసి మెట్ పల్లి పట్టణంలో ఫస్ట్ ఐ.ఐ.యం విద్యార్థులుగా నిలిచారు. దేశంలో ఉన్న 21 ఐ.ఐ.యం లో పోటీని ఎదుర్కొని విజయం సాదించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వి. బి. మహర్షి మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థి దశ నుండి శ్రద్ధ తో చదివిన త్రిలోచన్ మరియు త్రివిక్రమ్ లు పాఠశాలలో బాల్యం నుండే ర్యాంకర్లు గా నిలిచేవారని అన్నారు. ప్రస్తుతం సాయి త్రిలోచన్ బిజినెస్ ఎనాలిస్ట్, సాయి త్రివిక్రం వాల్యూ మూమెంటం లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా ఉద్యోగం చేస్తున్నారని వివరించారు. తమ విద్యార్థులు ఐ.ఐ.యం లో బి.టెక్ చేసి పట్టణం లోనే ఫస్ట్ ఐ.ఐ.యం విద్యార్థులుగా రికార్డు సృష్టించినందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థి దశలో వీరిని ర్యాంకర్లుగా తీర్చి దిద్దిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. వీరిని ప్రోత్సహించిన ప్రధానోపద్యాయురాలు సి. హెచ్. అనిత, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**రెండు పరీక్ష సెంటర్లు,పరిక్ష లు రాయనున్న 317 మంది విధ్యర్థులు**



పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న ఎంఈఓ శ్రీ మధు

తెలంగాణ రాష్ట్రం లో విధ్యశాఖ అధ్వర్యంలో నిర్వహించే భోర్డు పరిక్షలకు జగిత్యాల ఇబ్రహీంపట్నం మండలం లో గల మోడల్ స్కూల్ ఇబ్రహీంపట్నం ,జడ్పీహెచ్ఎస్ గోధూర్ పాఠశాలలో శుక్రవారం నుండి జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఇబ్రహింపట్నం మండల విద్యాధికారి బండారి మధు తెలిపారు. గురువారం పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్లను పరిశీలించారు. అనతరం మాట్లాడుతూ మోడల్ పాఠశాలలో 226 మంది విద్యార్థులు గోధూర్ పాఠశాలలో 91 మంది మెత్తం 317 మంది విద్యార్థులు పరీక్షల రాయబోతునారని , వారికి కావలసినటువంటి త్రాగునీరు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫ్యాన్లు లైట్లు అన్ని వసతులను ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించినట్లుగా తెలియజేశారు. విధ్యర్థుల తల్లిదండ్రులు ఇట్టి విషయాన్ని గమనించి పిల్లలని సకాలంలో పరీక్షా కేంద్రంలో పంపించాలని విద్యార్థిని విద్యార్థులు కానీ విధులు నిర్వహించేటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కానీ ఎవరు కూడా మొబైల్ ఫోన్స్ , ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకురాకూడదన్నారు. ఈ విషయాలను తల్లిదండ్రులు గమనించి పరీక్షా కేంద్రాల పరిసరాలలో ఉండకూడదన్నారు.

# జగిత్యాలలో ఘనంగా ఈటెల జన్మ దిన వేడుకలు




ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి

**– ఎసిఎస్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన వేడుకలు**



బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజిగిరి ఎంపి శ్రీ ఈటల రాజేందర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు...భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ఎంపి శ్రీ ఈటల రాజేందర్ గారి జన్మదిన వేడుకలు సందర్భంగా మార్కండేయ దేవాలయంలో పూజలు నిర్వహించి స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు,మాజీ కౌన్సిలర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎసిఎస్ రాజు, అడ్వకేట్ పుప్పాల సత్యనారాయణ, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, చిట్ల గంగాధర్, వేముల దేవరాజం, నరేందుల శ్రీనివాస్, గాధసూ భూమన్న, సిరిపురం గంగారాం, మడపెళ్ళి వీరన్న, ఎడమల వెంకట్ రెడ్డి, కొత్తకొండ బాలయ్య, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, తెనుగు భూమన్న తదితరులు పాల్గొన్నారు..

# ఎస్.ఎస్.సి విద్యార్థులకు కంపాక్స్ బాక్స్ ల పంపిణీ



ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి

**– ఇబ్రహింపట్నం మార్చి 20**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవతరగతి చదువు తున్న విధ్యర్థులకు బర్దిపూర్ గ్రామానికీ చెందిన ఎస్.ఎం.వై ఫౌండేషన్ అధ్యక్షులు సొంతి మోహన్ యోగి గురువారం కంపాక్సు బాక్స్ లు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం మోహన్ యోగి మాట్లాడుతూ పదవతరగతిలో మంచి మార్కులు సంపాధించి పాఠశాలకు మరియు తల్లితండ్రులకి మంచి పేరు తీసుకురావాలని , రానున్న రోజుల్లో ఉన్నత స్థాయిలో ప్రతి ఒక్కరు ఉండాలని తాము పుట్టిన గ్రామానికి మంచిపేరు తీసుకరావాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ట్రస్ట్ సభ్యులు, విధ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ప్రైవేట్ స్కూల్ టీచర్ మృతి

**కరపత్రం ప్రతినిధి గోదావరిఖని మార్చి 20:**



గోదావరిఖని అడ్డగుంటపల్లి లోని ఓ ప్రైవేట్ స్కూల్లో గణితం బోధించే బాలసాని సత్యం అనే ఉపాధ్యాయులు గుండెపోటుతో మృతి చెందారు. గురువారం స్కూల్ ఆవరణలో టెన్త్ విద్యార్థిని విద్యార్థులతో కలిసి ఫోటోలు దిగుతున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. చికిత్స కోసం హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు పేర్కొన్నారు. అందరికీ సుపరిచితుడైన సత్యం మృతి చెందడం పట్ల పలు విద్యాసంస్థల యాజమాన్యాలు సంతాపం ప్రకటించాయి.

# జమ్మికుంట పశువుల వార అంగడి వేలంపాట మంగళవారానికి వాయిదా



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మార్చి20**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పురపాలక సంఘం కార్యాలయంలో తేది: 20-03-2025 గురువారం రోజున మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ అధ్యక్షతన పశువుల వారం అంగడి మరియు తై-బజార్ ఫీజులు వసూలు చేసుకొనుటకు బహిరంగ వేలమును నిర్వహించబడింది. ఇట్టి వేలములో ఎవరూ వేలము పాట పాడనందున తిరిగి తేది: 25-03-2025 మంగళవారం రోజున ఉదయం 11.30ని,, లకు వేలము నిర్వహించబడును,

కావున ఆసక్తి కలిగిన వారు, వేలములో పాల్గొనదలచిన వారు, జమ్మికుంట పురపాలక సంఘం- కమిషనర్ పేరున ఏదైనా జాతీయ బ్యాంకు నుండి రూ? 2,00,000/- ల డిపాజిట్ డి.డి. రూపకముగా తేది: 24-03-2025 రోజున సా,, 4.00 గం,,ల లోగా కార్యాలయములోని పౌర సేవా కేంద్రములో సమర్పించగలరు. అదే విధముగా రూ,, 20,00,000/-ల సాల్వేన్సి సర్టిఫికేట్ మరియు నో-డ్యూ సర్టిఫికేట్లు డి.డి.తో పాటుగా జతపర్చగలని

-జమ్మికుంట, పురపాలక సంఘం కమిషనర్ ఎండి ఆయాజ్ తెలియజేశారు

# త్వరలో రూపురేఖలు మారబోతున్న కొత్తపల్లి హనుమాన్ జంక్షన్







**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట మార్చి 20**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి 18వ వార్డు లోని హనుమాన్ జంక్షన్ లో గురువారం నాడు జంక్షన్ నిర్మాణానికి మున్సిపల్ కమిషనర్ ఫయాజ్ ఆదేశాల మేరకు జమ్మికుంట టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీధర్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ ప్రదీప్ మున్సిపల్ ఏఇ నరేష్ మార్కింగ్ చేశారు.

హనుమాన్ జంక్షన్ కొరకు గత పాలకవర్గం 25 లక్షల రూపాయలు కేటాయించి టెండర్లు పూర్తి చేయగా ప్లానింగ్ ప్రక్రియ ఆలస్యం కావడంతో అట్టి దానిని కమిషనర్ ఆయాజ్ అభివృద్ధి పనులు ఆలస్యం కాకూడదని అధికారులతో గురువారం నాడు మార్కింగ్ చేయించి కాంట్రాక్టర్ ను పనులు చేయాలని ఆదేశించడం జరిగింది జమ్మికుంట మున్సిపల్ ఫండ్స్ సరిపోయినట్లయితే మున్సిపల్ ప్రత్యేక అధికారి అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అదనపు నిధులను సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నారని కమిషనర్ ఎండి ఆయాజ్ తెలియజేశారు

లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల
లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటినవదుర్గ
Dist. 320-G Region-VI Zone-I 2024-25
వారి ఆధ్వర్యంలో రేకుర్తి హాస్పిటల్ వారిచే
కోరుట్ల పట్టణంలో ఉచిత నేత్ర వైద్య చికిత్సా శిబిరం

కోరుట్ల మరియు పరిసర గ్రామాల ప్రజలకు శుభవార్త...!
తేది: 24-03-2025 సోమవారము రోజున ఉదయం 9-30 గం॥ల నుండి మధ్యాహ్నం 1:00 గం వరకు శ్రీ వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్ ఆర్గనైజేషన్ (సంఘ భవనం) నందు "లయన్స్ ఐ హాస్పిటల్" రేకుర్తి బృందంచే "ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరము" నిర్వహించబడును.
కంటి చూపు లోపాలు ఉన్నవారిని డాక్టర్లచే పరీక్ష చేయించి వారిలో మోతె బిందు (కంటి లో శుక్లాలు) ఉన్నవారిని గుర్తించి, ఆపరేషన్ అవసరమున్నచో వెంటనే రేకుర్తికి ఉచిత బస్సు సౌకర్యంతో తీసుకెళ్ళి ఉచితంగా ఆపరేషన్ చేయించగలము. పేషంట్ వెంట ఉన్న ఒక్కరికి పేషెంట్‌తో సహా భోజన వసతి, మరుసటి రోజు ఉచిత రవాణా సౌకర్యంతో కోరుట్ల కు చేర్చగలము. ఇట్టి సదవకాశాన్ని అవసరమున్న ప్రజలు వినియోగించుకోగలరని విజ్ఞప్తి.
నోట్:- ఆపరేషన్ చేయించుకొనువారు " తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు " జిరాక్స్‌లు తీసుకొని రాగలరు.
లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు:
✦ చనిపోయిన వారి శరీరాలను భద్రపరుచుటకు బాడీ ఫ్రిజర్స్ ఏర్పాటు
✦ మినరల్ ప్లాంట్ ద్వారా ప్యూరిఫైడ్ నీటి వసతి
✦ ఉచిత మెగా వైద్య శిబిరాలు ✦ మూత్రశాలలు, బస్ షెల్టర్ ఏర్పాటు
నేత్రదానం చేయండి... ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించండి
స్థలము: శ్రీ వీరబ్రహ్మేంద్ర కార్పెంటర్ ఆర్గనైజేషన్ సంఘ భవనం, జగిత్యాల రోడ్, క్రిష్ణ మందిరం వెనుక, కోరుట్ల.
అధ్యక్షులు: విశ్వనాథుల శ్రీనివాస్ సెల్: 9849631242 మరియు కార్యవర్గం
అధ్యక్షులు Lion కుందారపు మహేంధర్ సెల్: 9542572424
కార్యదర్శి Lion శ్రీగద్దె నరేంద్ర సెల్: 9440752334
కోశాధికారి Lion కొమ్ముల జగపతిరెడ్డి సెల్: 9440472891
అధ్యక్షురాలు Lion పోతని శ్రీలత సెల్: 9494456904
కార్యదర్శి Lion పొలాస గీతారాణి సెల్: 8309408060
కోశాధికారి Lion మంచాల రోజారమణి సెల్: 8463994848
GIVING IS LIVING
ఎదురుగట్ల కృష్ణాచారి 9676596963 ఎదురుగట్ల మనీష్ 9014984056
శ్రీ గాయిత్రి వుడ్ & కార్వింగ్ వర్క్స్
లత కంటి దవాఖాన ఎదురుగా, కోరుట్ల.
ప్రొ: రాధరపు సత్యనారాయణ & సన్స్
శ్రీ సాయిబాబా UPVC ఇండస్ట్రీస్ విండో & డోర్స్
Authorised Fabricator: Jamex, Pearl, Dimex, Sudhakar Profile Systems
మోతె రోడ్, జగిత్యాల. ✦ GS గార్డెన్ కాంప్లెక్స్, కోరుట్ల.
సెల్: 8143196964, 9441125707, 9940458509

## జిల్లా జడ్జిని కలిసిన పోలీస్ కమిషనర్



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

నిజామాబాదు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాలని పోలీసు కమిషనర్ సాయిచైతన్య మర్యాదపూర్వకంగా కలిసారు.గురువారం జిల్లా కోర్టు కార్యాలయం యందు న్యాయమూర్తి సునీత కుంచాలకు సీపీ సాయి చైతన్య పుష్పగుచ్చం అందజేశారు.జిల్లా జడ్జి పోలీస్ కమీషనర్ ని స్వాగతిస్తూ అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు...

**- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు**

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి**

కోరుట్ల మండలం కిషన్ రావు పల్లి గ్రామానికి చెందిన ఏనుగు రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సమక్షంలో 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం కోరుట్ల పట్టణానికి చెందిన మహాదేవ స్వామి ఆలయ మాజీ అధ్యక్షులు జికూరు కిషోర్ తోపాటు కోరుట్ల పట్టణ 8 9 29వ వార్డులకు చెందిన



సుమారు వంద మంది యువకులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా నూతనంగా చేరిన యువకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ డిక్లరేషన్ బిల్లును అసెంబ్లీలో పాస్ చేసినందుకు అలాగే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తో పాటు కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరమాండ సత్యనారాయణ సీనియర్ నాయకులు అన్న అనిల్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## డిస్ట్రిక్ లీగల్ సెల్ సర్వీసెస్ అధారిటి మెంబర్‌గా డాక్టర్ కవిత రెడ్డి

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**



ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ కవిత రెడ్డిని డిస్ట్రిక్ లీగల్ సెల్ సర్వీసెస్ అధారిటి మెంబర్‌గా ఎంపిక చేశారు. ఎంపిక చేసిన ఉత్తర్వుల కాపీని గురువారం జిల్లా న్యాయమూర్తి సునీత కుంచాల చేతుల మీదుగా డా.కవితారెడ్డి అందుకున్నారు.

# మాంసం అమ్మకం దుకాణాల వద్ద పారిశుధ్య అధికారుల తనిఖీలు...

**- ఆస్థిపన్ను చెల్లించని వ్యాపార సంస్థలను సిజ్ చేసిన నగరపాలక సంస్థ అధికారులు.**

**- పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఏ సి) జె. అరుణశ్రీ.**

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

మాంసం వ్యాపారులు తమ అమ్మకం దుకాణాల వద్ద మేకలు , గొర్రెలువధిస్తే జరిమానా విధించడంతో పాటు చట్ట ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందని రామగుండం నగర పాలక సంస్థ అధికారులు హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు గురువారం రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి నేతృత్వంలో పారిశుద్ధ్య విభాగం అధికారులు తనిఖీలు నిర్వహించారు.





నిబంధనలకు విరుద్ధంగా అమ్మకం దుకాణాల వద్ద మేకలు వధిస్తున్న ముగ్గురు వ్యాపారులకు ఒకొక్కరికీ వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించారు. కుళ్లిన మాంసం వ్యర్థాలు విచ్చలవిడిగా ముందున్న రోడ్లపై , సమీపంలోని కాలువలలో పడవేయడం వలన పరిసరాల్లో దుర్గంధం వ్యాపిస్తుందని ఫిర్యాదులు వస్తున్నందున మాంసం దుకాణాలను కళ్యాణ్ నగర్ ప్రాంతం నుండి తరలించాలని సూచించారు. నిషేధిత ప్లాస్టిక్ సంచులను ఉపయోగించకూడదని ఆదేశించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సూపర్వైజర్ దయానంద్, సంపత్ తదితరులు ఈ తనిఖీలు నిర్వహించారు.

2. ఆస్తిపన్ను చెల్లించని వ్యాపార సంస్థలను రామగుండం నగర పాలక సంస్థ అధికారులు గురువారం సీజ్ చేశారు. లక్ష్మీ నగర్ ప్రాంతంలో ఏళ్ల తరబడి ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకుండా పలు దఫాలుగా నోటీసులు జారీ చేసినా స్పందించని నాలుగు వ్యాపార సంస్థలను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు రెవెన్యూ విభాగం అధికారులు సీజ్ చేశారు. డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఆర్ ఓ ఆంజనేయులు , ఆర్ ఐ శంకర్ రావు , ఖాజా వార్డు అధికారులు సంకీర్తన , శ్రీనివాస్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

## టీజీవోస్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**





తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా డైరీ,నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ జిల్లా అధికారులు విధి నిర్వహణలో సమర్దవంతంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకువెళ్లి అర్హులకు పథకాలు చేరే లా కృషి చేయాలని సూచించారు.టీజీవో సంబంధించిన చాలా సమస్యలు గత ప్రభుత్వంలో పెండింగ్ లోఉన్నాయి ఆర్ధికపరమైన బిల్లులు ఇప్పటి వరకే కొన్ని పరిష్కారం చేసామని,మిగిలిన సమస్యలు కూడా విడతల వారీగా పరిష్కరిస్తాం అన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ.జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు,నుడా చైర్మన్ కేశవేణు,టీజీవో రాష్ట్ర కార్యవర్గం,జిల్లా కార్యవర్గం సభ్యులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి యువ ఉత్సవం - 2025 పోస్టర్ ఆవిష్కరణ

**కరపత్రం ఖమ్మం రూరల్ ప్రతినిధి:-**

స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో గురువారం నాడు నెహ్రూ యువ కేంద్ర వారి ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువ ఉత్సవ్ - 2025 పోస్టర్ ఆవిష్కరణను ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్, ప్రియదర్శిని విద్యా సంస్థల చైర్మన్ శ్రీ కాటేపల్లి నవీన్ బాబు, ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చైర్మన్ నవీన్ బాబు మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్ర (NYK), ఖమ్మం వారు నిర్వహించే జిల్లా స్థాయి యువ ఉత్సవ్ లో యువత తమ ప్రతిభను ప్రదర్శించడానికి, సృజనాత్మకతను పెంపొందించడానికి మరియు దేశభక్తిని ప్రోత్సహించడానికి ఒక సువర్ణమైన వేదిక అని, జిల్లా స్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని మా కళాశాలను ఎన్నుకోవడం పట్ల వర్షం వ్యక్తం చేశారు, విద్యార్థులు తమ తమ ప్రతిభను నిరూపించుకునేందుకు ఇది పరిపూర్ణమైన వేదిక, మరియు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కార్యక్రమం



అధికారి కె. భానుచంద్ మాట్లాడుతూ గ్రామీణ యువత జాతి నిర్మాణ ప్రక్రియలో పాల్గొనడానికి అవకాశాలను కల్పించడంతో పాటు వారి వ్యక్తిత్వం మరియు నైపుణ్యాల అభివృద్ధికి అవకాశాలను కల్పించే లక్ష్యంతో 1972 సంవత్సరంలో నెహ్రూ యువ కేంద్రాలు స్థాపించబడ్డాయని, దీని యొక్క ప్రధాన లక్ష్యం మంచి పౌరసత్వం, లౌకిక మార్గాల్లో ఆలోచించడం మరియు ప్రవర్తించడం, నైపుణ్యాభివృద్ధి మరియు యువత ఉత్పాందక మరియు వ్యవస్థీకృత ప్రవర్తనను అవలంబించడంలో సహాయపడటం వంటి విలువలను అభివృద్ధి చేయడంపై ప్రధాన దృష్టి ఉందని, శనివారం జరిగే కార్యక్రమం లో విద్యార్థులు మొబైల్ ఫోటోగ్రఫీ, యంగ్ ఆర్టిస్ట్ క్యాంప్, యువ రచయితల పోటీ, ప్రకటన పోటీ, సాంస్కృతిక ఉత్సవం,మరియు సైన్స్ ఎగ్జిబిషన్ లలో తమ



నైపుణ్యాలను ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.గోపాల్ మాట్లాడుతూ యువతలో సృజనాత్మకత, నాయకత్వం మరియు సామాజిక బాధ్యతను పెంపొందించడానికి ఈ కార్యక్రమం విద్యార్థినులకు ఒక గొప్ప అవకాశం అని, అభివృద్ధి చెందిన మరియు ఐక్యమైన భారతదేశాన్ని నిర్మించడంపై దృష్టి సారించే పంచ ప్రాణ్ అనే ఇతివృత్తం చుట్టూ పోటీలు జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ దేశం పరివర్తన చెందాలంటే ప్రతి యువత సమాజాన్ని మరియు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడానికి సామాజిక బాధ్యతను తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు..

# ప్రతిపక్షాలవి తప్పుడు ప్రచారాలు

**- రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**



**సాయికృష్ణ కట్కం, కరపత్రం ప్రతినిధి**

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఇటుక బట్టీల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు బిజేపి నేతలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అన్నారు.తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక నే ప్రతిపక్షాల కుట్రతో తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే భూపతి రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ,ప్రాణహిత చేవెళ్ల 21వ ప్యాకేజీ పనుల్లో డిజైన్ మార్పు ఉండదన్నారు.పాత డిజైన్ ప్రకారమే లిఫ్ట్ పనులు జరుగుతాయని స్పష్టం చేశారు.మంచిప్ప చెరువు కట్ట ఒక మీటర్ ఎత్తు పెంచే అవకాశం ఉందని దాని ద్వారా సమీప గ్రామాల భవిష్యత్తును పరిగణలోకి తీసుకుని పనులు చేస్తారని అన్నారు.ఎత్తు పెంపు వల్ల గ్రామాలకు ఎలాంటి నష్టం ఉండదని తెలిపారు.ప్రాణహిత చేవేళ్ల ప్యాకేజీ పనుల కోసం రూ.6 వందల కోట్ల తో పనుల కోసం ప్రతిపాదనలు పంపామని త్వరలోనే నిదులు వస్తాయని అన్నారు. తెలంగాణ యూనివర్సిటీ పేరు మార్చబోమని భూపతి రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ జనరంజకమని ప్రశంసించారు.సీఎం రేవంత్ రెడ్డి పాలన సబ్బండ వర్ణాలకు అమోదయోగ్య పాలన అందిస్తున్నారని కితాబిచ్చారు.ఈ విలేఖరుల సమావేశంలో మార్కేట్ కమిటి చైర్మెన్ ముప్ప గంగారెడ్డి,డిసిసి డేలిగేట్ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## ఉప్పలపాటి సుబ్బారావు మృతి పట్ల నామ విచారం

**కరపత్రం ఖమ్మం ప్రతినిధి:-**

వేంసూరు మండలం దూళ్లకొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉప్పలపాటి సుబ్బారావు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సుబ్బారావు కుటుంబాన్ని ఫోన్ ద్వారా పరామర్శించిన నామ ఆయన పార్టీ కోసం చేసిన కృషిని, తమ మధ్య ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. సుబ్బారావు నిబద్ధత నాయకుడని రాజకీయ ప్రస్థానం ప్రారంభం చేసిన తొలి నాళ్ల నుంచి తనతో పాటు పయనించారని, ఆయన సేవలు మరిచిపోలేనివని నామ తెలిపారు. సుబ్బారావు మృతి పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరని లోటుగా నామ పేర్కొన్నారు. సుబ్బారావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించిన నామ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎంపీ నామ ఆదేశాలు మేరకు క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల



సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, నామ వ్యక్తిగత కార్యదర్శి జి నాగరాజు తదితరులు వేంసూరు మండలం దూళ్లకొత్తూరు గ్రామం వెళ్లి సుబ్బారావు పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.